
తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
మంగళవారం, ఏప్రిల్ 22, 2025 | సంపుటి-1 సంచిక-131 పేజీలు-10
The Largest Readers Local Digital Daily



# అడ్డదారిలో ట్రాన్స్‌కో కనెక్షన్లు!

- బఫర్ జోన్ నిర్మాణాలకు యథేచ్ఛగా లైన్ క్లియర్
- చట్ట విరుద్ధమని తెలిసినా కనెక్షన్లు ఇచ్చిన అధికారులు
- బఫర్ జోన్లో అక్రమార్కుల మాయాజాలం
- విద్యుత్ అధికారులకు అంత ప్రేమ ఎందుకో?
- ఏడుపాయల్లో అవినీతి లీలలు



ప్రసిద్దిగాంచిన ఏడుపాయల వనదుర్గామాత ఆలయ ప్రాంగణంలోని బఫర్ జోన్‌లో అక్రమార్కుల లీలలు రోజుకొక్కటి వెలుగులోకి వస్తున్నాయి..ఇప్పటికే అధికారులను బురడీ కొట్టించి బఫర్ జోన్లో ఇష్టారీతిగా నిర్మాణాలు చేపట్టిన విషయం తెలిసిందే. తాజాగా మరో విషయం వెలుగులోకి వచ్చింది. అసలు బఫర్ జోన్‌లో ఎవరైనా నిర్మాణాలు చేపడితే వారికి విద్యుత్ కనెక్షన్ ఇవ్వకూడదనేది నిబంధన..ఈ నిబంధనలను విద్యుత్ అధికారులు యథేచ్ఛగా దుర్వినియోగం చేశారు.. బఫర్ జోన్‌లో నిర్మాణాలే చేపట్టవద్దంటే ఏకంగా విద్యుత్ కనెక్షన్లను ఇవ్వడంతో అక్రమార్కులకు ట్రాన్స్‌కో అధికారులు ఏ రకంగా సహకారాలు అందించారో అర్థమవుతోంది... - (పాపన్నపేట-సిరిన్యూస్)

వివరాలు 3లో





## ప్రధాని మోదీతోనే దేశాభివృద్ధి

- ప్రజలకు న్యాయం చేసేందుకు సంచలనాత్మక నిర్ణయాలు
- వక్ఫ్ సవరణ చట్టంపై పేద ముస్లింలలో అపోహలు వద్దు
- నిజమైన అర్హులకు లబ్ధిచేకూరేలా చట్టం తీసుకొచ్చాం
- అల్లర్లు రేపేందుకు కొందరు ప్రయత్నాలు
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు

2



2

## రూ.4.58 కోట్లతో నూతన రహదారులు

- శరవేగంగా తెల్లాపూర్ అభివృద్ధి
- మౌలిక సవతుల కల్పనకు అధిక ప్రాధాన్యత
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## వ్యక్తికి ఆధార్.. భూమికి భూధార్

- భూ భారతితో రైతుల భూసమస్యలకు తక్షణ పరిష్కారం
- ఈచట్టం ద్వారా సాగులో ఉన్న ప్రతి రైతుకు న్యాయం
- జూన్ 2 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తాం
- రైతులు ఒక్కరూపాయి చెల్లించాల్సిన పనిలేదు..
- చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి
- సంగారెడ్డి కలెక్టర్ క్రాంతి వల్లూరు

2



# ఆక్రమణలపై ఉక్కుపాదం!



## యథేచ్ఛగా ఆక్రమణలు

అధికారులకు ఫిర్యాదు చేసిన బాధితుడు

- అలుగును మొరంతో పూడ్చుతున్న వైనం
- మాసాయి పేట బొమ్మారంలో ఘటన

2




- బొమ్మారంలో అధికారుల పరిశీలన
- మాసానికుంట అలుగు పూడ్చివేతపై సిరి కథనం
- అక్రమార్కులకు నోటీసులు

నీటిపారుదల శాఖకు చెందిన కాలువలు, కుంటలు, చెరువులు, వాగులను యథేచ్ఛగా కబ్జాకు గురవుతున్నాయి. నీటి వనరులైన వీటిని కాపాడుకోవాల్సిన అధికారులు చేతులు ముడుచుకుని కూర్చుంటున్నారు. దీంతో కబ్జాదారులు ఇష్టారీతిగా ఆక్రమణకు పాల్పడుతున్నారు. ఇలాంటి వాటిపై సిరి దినపత్రిక అక్షర యుద్ధం చేస్తోంది..అధికారులను కదలిస్తుంది..అక్రమార్కులకు అడ్డుకట్ట వేయడానికి ప్రయత్నిస్తుంది..అందులో భాగంగానే మెదక్ జిల్లా మాసాయిపేట మండలం బొమ్మారంలోని సర్వే 831, 832లోని మాసానికుంట అలుగును మొరంతో పూడ్చివేస్తున్నారనే విషయాన్ని ఈనెల 17న సిరి పత్రికలో యథేచ్ఛగా ఆక్రమణలు అనే కథనం వెలుగులోకి తెచ్చింది. అలుగును పూడ్చివేయడమే కాకుండా ఇదే సర్వే నంబర్లో ఉన్న దుద్దాల శశిష్ట అనే రైతుకు చెందిన భూమిలో రాళ్ళ కంచెను తొలగించి కబ్జాకు పాల్పడుతున్నట్లు అధికారులకు ఫిర్యాదు కూడా చేశాడు. కాగా మాసానికుంటతో పాటు మరో మూడు కుంటలను సైతం కబ్జాకు గురి చేస్తున్నారని అధికారులు స్పందించి సోమవారం విచారణ, పరిశీలన చేశారు. తహసీల్దార్ జ్యోతి, ఆర్ఐ ధరమ్‌సింగ్, ఇరిగేషన్ డీఈఈ రాజేందర్, మైనింగ్, సర్వేయర్ నర్సింలు పంచనామా నిర్వహించి అలుగు, కుంటలు కబ్జాకు గురైనట్లు గుర్తించి సదరు వ్యక్తులకు నోటీసులు జారీ చేశారు. వారం రోజుల్లోగా స్పందించకుంటే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. (సంగారెడ్డి ప్రతినిధి-సిరిన్యూస్)